GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Revenue Department – Distribution of House site pattas (Including D Pattas) to eligible beneficiaries under the program "NAVARATNALU - PEDALANDARIKI ILLU" on 25th December, 2020 – Orders – Issued.

REVENUE (LANDS.I) DEPARTMENT

G.O.MS.No. 391 Dated: 24-12-2020.
Read the following:

1. G.O.Ms.No.367, Revenue (Assignment-I) Dept., dt.19-08-2019.
2. G.O.MS.No.488, Revenue (Assignment-I) Dept.,,Dt 02-12-2019.
3. G.O.Ms.No.86, Revenue (Lands-I) Dept., Dt.20.03.2020.
4. G.O.Ms.No.99, Revenue (Lands-I) Dept., Dt. 31.03.2020.
5. G.O.Ms.No.187, Revenue (Lands-I) Dept., Dt. 25.06.2020.
6. Council resolution No.185/2020, Dt.27.11.2020.

&&&

ORDER:

The Government have planned to issue House site pattas to all homeless poor who are under below poverty line irrespective of caste, creed and religion under the Program "NAVARATNALU - PEDALANDARIKI ILLU". Accordingly, guidelines were issued from time to time in the references 1st to 5th read above to ensure proper implementation of the programme.

2. Now, Government hereby decide to distribute House site pattas in the format as prescribed under BSO 21 to all eligible beneficiaries under the program "NAVARATNALU- PEDALANDARIKI ILLU" from 25th December, 2020 onwards in all over the State of Andhra Pradesh. The model format is accordingly enclosed.

3. All the District Collectors shall take necessary action accordingly. (BY

ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

V. USHARANI
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
All the District Collectors.
The Special Chief Secretary to Govt. & Chief Commissioner of Land Administration, A.P., Vijayawada.
The Commissioner & IG, Registration & Stamps Department.
The Special Commissioner, House Sites, A.P., Vijayawada.

Copy to:

The Revenue (Stamps & Registration) Department
The PS to Prl.Secy. to Hon'ble C.M.
The OSD to Hon'ble Dy C.M.(Revenue)
The OSD to Chief Secretary.
The PS to Special CS to Govt., Revenue (S&R) Department.
The PS to Prl. Secy. to Government, Revenue (Lands) Department.
General Administration (Cabinet) Department,
SC/SF

//FORWARDED::BY::ORDER//

SECTION OFFICER

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము - రెవిన్యూ శాఖ

ఇంటి స్థలము పట్టా

పట్టా నెం :

జిల్లా :

మండలం : పట్టణము/

గ్రామము : వార్డు/ ఆధార్ నెం :

శ్రీమతి /కుమారి :.....,

వయస్సు :.....

తండ్రి/భర్త :.....,

..... జిల్లా , ... మండలం/పట్టణము

..... గ్రామము/వార్డు, నందు నివేశన స్థలము కొరకు పెట్టుకున్న ధరఖాస్తు అంగీకరించబడిందని లబ్ధిదారునకు తెలుపడమైనది.

ఉత్తరం :

తూర్పు :

దక్షిణము :

పడమర :

ఈ హద్దులకు మధ్యనుండే ..... చదరపు గజములు కొలతగల ఈ క్రింది భూమి, 21వ బోర్డ్ స్టాండింగ్ ఆర్డరు యొక్క నిబంధనలను అనుసరించి ఈ క్రింది షరతులతో కూడిన అస్సైండు (మంజూరు) చేయడమైనది.

నివేశనపు లేఅవుటు ఉత్తర్వులు నెంబరు	రీ సర్వే నెంబరు	బ్లాకు/ప్లాటు నెంబరు

1. నివేశన స్థలములో ఒక్కఇల్లు మాత్రమే కట్టవలెను .
2. ఈ పట్టా మంజూరు చేయబడిన తేదీ నుండి ఇరువది నాలుగు మాసముల కాలపరిమితి లోగా గ్రామ పంచాయితీ/ మునిసిపాలిటీ/కార్పొరేషన్ వారు ఆమోదించిన లేదా ప్రభుత్వ నియమనిబంధనల మేరకు పూరిఇల్లు/ పెంకుటిల్లు/ మిద్దెఇల్లు వగైరా కట్టడములు పూర్తి చేయవలెను.
3. కట్టడమునకు నాలుగు వైపులా ఆమోదిత ప్లాను ప్రకారము ఖాళీ స్థలమును విడిచిపెట్టవలెను.
4. కట్టడమునకు బదులుగా వేరు తరహాయు, కొలతలు గల కట్టడమును గానీ, చాలా మట్టుకు పూర్తి చేయనియడల లేక 3వ షరతులో నిబంధించినట్టు అసలు కట్టడమునకు నలువైపులా నిర్దేశించిన స్థలమును ఖాళీగా విడిచిపెట్టనియడల లేక సదరు కట్టడము కట్టబడి అటు తరువాత వదిలివేయబడిన ఒక సంవత్సర కాలము వరకు కాపురము లేకుండగనే మరమత్తు స్తితిలోనే ఉంచినట్లయితే తక్షణము సదరు నివేశ స్థలములో తిరిగి ప్రవేశించి దాని కట్టడమును కూడా స్వాధీనము చేసికొనుటకు ప్రభుత్వము వారికి అధికారము కలిగియున్నారు. అట్టి సంధర్భములో నేలమీద నుండి ఏ కట్టడములకు గానీ, ఇతర అభివృద్దులకుగానీ ఎట్టి పరిహారము చెల్లించబడదు. కట్టడమునకు ముందు వైపున మరియు వెనక వైపున కూడా భవన నిర్మాణ నిబంధనల ప్రకారం ..... అడుగులు స్థలము ఖాళీగా విడిచిపెట్టవలెను మరియు ఈ భూమిపై కట్టడములు ప్రారంభించుటకు ముందు సంబంధిత మున్సిపాలిటీ/కార్పొరేషన్/పంచాయితీ వగైరా స్థానిక సంస్థల నుండి చట్ట ప్రకారము అవసరమైన అనుమతి ప్రకారమే ఉండవలెను.
5. ఈ స్థలములో లభించు లేదా లభించగల బంగారము మరియు ఇతర లోహములను లేదా బొగ్గు వగైరా ఖనిజ సంపద కలిగియుండు లేదా కలిగియుండునట్టి తోచెడి రాళ్ళు లేదా బండలకు సంబంధించిన హక్కులు ప్రభుత్వము వారే ఉంచుకొనిరి మరియు ప్రభుత్వము వారి యొక్క ఉత్తర్వులు లేదా లైసెన్సులు సక్రమముగా పొందియుండినవే తప్ప, అస్సైనుదారు వాటిని ఏ విధముగాను ఉపయోగించుకొనరాదు మరియు ప్రభుత్వము వారి నుండి అట్టి ఉత్తర్వులు లేదా లైసెన్సులు పొందిన వ్యక్తి, సదరు లోహములను, బొగ్గు వగైరాలు వెలికి తీయుటకు లేదా

వాడుకొనుటకు లేదా అట్టి ప్రయత్నము చేయుటకు అవసరమైనప్పుడు లోపలికిరావడం/వెలుపలికిపోవడం మొదలైన వాటి విషయములలో సంపూర్ణమైన నిరాటంకమైన స్వేచ్ఛను, హక్కుని కలిగియున్నారు. అట్టి సందర్భములలో భూమి ఉపరితలము యొక్క భాగమునకు అప్పైనుదారు కల్గుగల యావత్తు నష్టములకు పరిహారము చెల్లించుటకు లేదా ఇచ్చుటకు లోబడిన ఈ హక్కును ఉంచుకొనడమైనది. సదరు భూమి మీద లేదా భూమి చుట్టుగానీ ఉన్న ప్రస్తుత రివాజైన హక్కులు మరియు సంప్రదాయక హక్కులు యధాతధముగా నుండును. ఈ మంజూరు ఉత్తర్వులు అట్టి హక్కులను ఏ విధముగానూ ప్రభావితము చేయవు.

6. ఇక మీదట సదరు గ్రామమును, పట్టణమని ప్రకటన చేయబడినట్లయితే సదరు నివేశమునకు నేలపన్ను విధించుటకు ప్రభుత్వమువారికి అధికారము కలదు.
7. ప్రభుత్వ అనుమతి లేకుండా భూమిని అన్యాక్రాంతము చేసిన యెడల, అట్టి అన్యాక్రాంతము చెల్లుబాటుకాదు.
8. ప్రజాహిత ప్రయోజనము నిమిత్తము లేదా ప్రభుత్వ ప్రయోజనములకు అవసరమైనదని భావించినచో ప్రభుత్వమువారు ఈ ఉత్తర్వులను రద్దుచేసి, అప్పైను భూమిలోకి ప్రవేశించుటకు హక్కు కలిగియున్నారు. అట్టి సందర్భములో ఈ భూములకు ఎట్టి పరిహారము చెల్లించబడదు.
9. ఈ అప్పగింత స్థలము విషయములో ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ భూముల బదిలీ (నిషేధ) చట్టము 9/1977 యందలి షరతులు వర్తించును మరియు అన్ని ఫైనాన్సింగ్ బ్యాంకులకు (వాణిజ్య బ్యాంకులు మరియు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు) గృహ నిర్మాణమునకు కావలసిన అప్పు/ఋణము మంజూరి నిమిత్తము ఇంటి నివేశన స్థలాన్ని కుదువ పెట్టవచ్చును. అన్యాక్రాంతము చేసినట్లు భావించినచో ప్రభుత్వమువారు ఉత్తర్వులు రద్దుచేసి అప్పైను భూమిలోకి ప్రవేశించు హక్కు కలిగియున్నారు. అట్టి సందర్భములో ఈ భూములకు వాటి పైనున్న కట్టడములకు మరి ఏవిధమైన అభివృద్ధి పనులకు ఎట్టి పరిహారము చెల్లించబడదు.
10. ఈ పట్టా పై తదుపరి చర్యలు హైకోర్టు/సుప్రీమ్ కోర్టుల నందు పెండింగులో వున్న కేసులలో తుది ఉత్తర్వులను అనుసరించి చేపట్టబడును.
11. ఈ ఉత్తర్వులు పూర్తిగా అసమంజసమని లేదా తప్పుగా ఇచ్చుట జరిగినదని లేదా బి.యస్.ఓ. నెం.21లో పేర్కొనిన అధికారపరిధిని అతిక్రమించి ఇచ్చుట జరిగినదని లేదా ఉత్తర్వులు ఇచ్చుటలో అక్రమము జరిగినదని భావించిన సందర్భములో ఈ ఉత్తర్వులు రద్దు పరచబడును.
12. అప్పీలులో గానీ, పునర్విమర్శలో గానీ తిరిగి ఈ అప్పైన్మేంట్ రద్దుచేయబడు పక్షమున లేదా ఈ గ్రాంటులోని షరతులకు అనుగుణముగా ప్రభుత్వమువారు నివేశన స్థలము/నివేశములో తిరిగి ప్రవేశించు పక్షమున ఈ భూమి పైన అప్పైనుదారు నిర్మించుయుండు గల ఎట్టి కట్టడమునకు కానీ లేదా భూమికి పట్టాదారు చేసియుండు అభివృద్ధులకు గానీ పరిహారమును కోరుటకు హక్కులేదు.
13. ఈ ఉత్తర్వులలో పేర్కొనిన ఏ నిబంధనైననూ లేదా అన్ని నిభందనలను ఉల్లఘించినచో ప్రభుత్వము వారు పునఃస్వాధీనము చేసుకొనుటకు హక్కు కలిగియున్నారు. అట్టి సందర్భములో ఈ భూమికి ఎట్టి పరిహారము చేల్లించబడదు.
14. షరతులు ఉల్లంఘన జరిగినదా లేదా అను ప్రశ్న ఉదయించిన సందర్భములో సదరు విషయములను ప్రభుత్వము వారికి నివేదించవలయును. ప్రభుత్వ నిర్ణయమే తుది నిర్ణయము కాగలదు.

స్థలము: **తహశీల్దారు**

తేది: _____

మండలము